DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, సెప్టెంబర్ 25, 2025


# మూడు సంవత్సరాల్లో అర్హులందరికీ ఇల్లు, ఆర్థిక భరోసా

- మంత్రి పొంగులేటి
- రైతుల సంక్షేమం, పేదవర్గాల ఆత్మగౌరవమే ప్రభుత్వ లక్ష్యం
- ఆత్మ కమిటీ చైర్మన్‌గా సుంకవెల్లి వీరభద్రరావు ప్రమాణ స్వీకారం
- 966 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, రూ. 19 లక్షల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



8 లో

# కలెక్షన్ల కార్పొరేటర్లకి షాక్



## కాప్రా సర్కిల్ లో కౌన్ డౌన్ | 15 రోజులలో అక్రమ కట్టడాలు సీజ్

- పైసలు తిన్నోళ్ళు పరేషాన్
- అయోమయంలో కార్పొరేటర్లు
- సీజ్ చేస్తే ఊరుకుంటామా..
- లక్షల్లో ముడుపు లిచ్చాం.. అవన్నీ బయట పెట్టేస్తాం
- నిర్మాణదారుల అల్టిమేటం

కాప్రా సర్కిల్ లోని అక్రమ నిర్మాణాలపై చర్యలకు అధికారులు సిద్ధమయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులకు దూరంగా నిర్మించిన పలు కట్టడాలకు సంబంధించి ఇప్పటికే సోకాస్ నోటీసులు జారీ చేసిన అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలకు రంగం సిద్ధం చేస్తున్నారు. కాప్రా సర్కిల్లో అడ్డగోలు నిర్మాణాల మాటన జరుగుతున్న అవినీతి తంతుపై డిడి9 వార్తలు వరుస కథనాలు వెలువడ్డాయి. ఈ కథనాలు ఆధారంగా ప్రజావాణిలో సైతం ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన బహుళ అంతస్తుల వ్యవహారంలో అధికారులు చర్యలు తీసుకునేందుకు సన్నద్ధమవుతున్నారు

డిడి 9 వార్త, హైదరాబాద్

2 లో

## అతడంటేనే వైద్యం

- వాగులు వంకలు మైళ్లు దాటిన వైద్యం
- ఎండ వాన లెక్క చేయకుండా గిరిజన గ్రామాలకు వైద్యం
- కాలి నడకతోనే మైళ్ళ దూరం
- కొండాయి వైద్యుడు హెచ్.ప్రణీత్ కుమార్ ఘనత

7 లో



## మేడారం అభివృద్ధి పనుల్లో వేగం పెంచిన ప్రభుత్వం

- అధికారులతో మంత్రులు సీతక్క, కొండ సురేఖ సమీక్ష



5 లో



## ఇందిరమ్మ ఇళ్లు పేదల కల సాకారం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- అశ్వాపురంలో నమూనా గృహం ప్రారంభం
- 97 మందికి పట్టాల పంపిణీ

7 లో

# దొంగ పట్టాదారు పాస్‌బుక్స్ తయారీ గుట్టురట్టు చేసిన పోలీసులు

- **కళ్లెం అంజి రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు తో వెలుగులోకి వచ్చిన సంఘటన**
- **ఐదుగురు అరెస్ట్ – నకిలీ పాస్ బుక్స్, కార్లు స్వాధీనం**

**కూసుమంచి, సెప్టెంబర్ 23 (డీడీ 9 వార్త)**

జక్కేపల్లి గ్రామానికి చెందిన రైతు కళ్లెం అంజి రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు పెద్ద ఎత్తున దర్యాప్తు చేపట్టారు. పట్టాదారు పాస్‌బుక్స్ ఇప్పిస్తామని చెప్పి కొంతమంది డబ్బులు తీసుకొని నకిలీ పాస్‌బుక్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు.

ఈ రోజు తెల్లవారుజామున 5 గంటల సమయంలో కూసుమంచి మండలం గంగాబండ తండా ఫ్లై ఓవర్ వద్ద ఐదు గురిని అదుపులోకి తీసుకొని విచారించగా, జక్కేపల్లి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో రైతులను మోసం చేసి దొంగ పట్టాదారు పాస్‌బుక్స్ తయారు చేస్తున్నట్లు నిందితులు అంగీకరించారు.

నిందితుల నుండి స్వాధీన పరచుకున్న వివరాలు. వారి వద్ద నుండి రెండు కార్లు, అలాగే తయారు చేసిన నకిలీ పట్టాదారు పాస్‌బుక్స్-10 స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసులు వెల్లడించిన వివరాలు**

రైతులకు "పట్టాదారు పాస్ బుక్స్ ఇప్పిస్తాం" అంటూ నమ్మబలికి డబ్బులు వసూలు చేశారు. సేకరించిన డబ్బుతో నకిలీ పాస్ బుక్స్ తయారు చేసి అందించారు. విచారణ అనంతరం నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపగా కేసు విచారణ కొనసాగుతున్నది.

**అరెస్టయిన నిందితుల వివరాలు:**

1. కొత్త జీవన్ రెడ్డి (53), రైతు, జక్కేపల్లి గ్రామం, కూసుమంచి మండలం.
2. కొండూరి కార్తీక్ (36), వ్యాపారి, గార్ల బయ్యారం, మహబూబాబాద్ జిల్లా - ప్రస్తుతం ఖమ్మం.
3. పారిపత్తి సాయి కుశాల్ (28), వ్యాపారి, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
4. జక్కపల్లి వరప్రసాద్ (39), ప్రైవేట్ ఉద్యోగి, కొత్తగూడెం.
5. నందమూరి లక్ష్మణరావు (43), వ్యాపారి, మంచికంటి నగర్, ఖమ్మం - ప్రస్తుతం సారపాక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

**స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు**

TS 28 K 8811 నంబరు గల కారు
TG 28 3779 నంబరు గల కారు
నకిలీ పట్టాదారు పాస్‌బుక్స్-10

రైతులను మోసం చేసి నకిలీ పాస్ బుక్స్ ఇచ్చిన గ్యాంగ్ పట్టుబడటంతో గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది.

రైతులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిక. పోలీసులు రైతులను అప్రమత్తం చేస్తూ నిజమైన పట్టాదారు పాస్‌బుక్స్ కోసం తప్పనిసరిగా రెవెన్యూ శాఖ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కళ్ళెం అంజి రెడ్డి పిర్యాదు మేరకు చాకచక్యంగా నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాలు తయారు చేసే ముఠాను పట్టుకున్న పోలీసు అధికారులను ఉన్నతాధికారులు అభినందించారు.

# చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన

- **13వ రోజుకు చేరిన సమ్మె**
- **డైలీ వేజ్ వర్కర్లకు కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి**
- **గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్గి చిరంజీవి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావుద్.**

**డి డి 9 వార్త న్యూస్ ములుగు ప్రతినిధి**



గిరిజన ఆశ్రమ పాఠశాలు, హాస్టల్లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఐటిడిఏ ముందు చేస్తున్న నిరవధిక సమ్మె 13 వ రోజు కార్మికులు చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్గి చిరంజీవి,సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎండీ దావుద్ మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలు, హాస్టల్లో డైలీవేజ్ , కాంటినెంట్, పార్ట్ టైం వర్కర్లుగా పనిచేస్తున్న వారికి గత 30 సంవత్సరాల నుండి జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 64 ప్రకారం వేతనాలు చెల్లించాలని మౌలిక ఆదేశాలు ఇచ్చారు. దానిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం ఫలితంగా వేతనాలు బాగా తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున జీవో నెంబర్ 64 ను అమలు నిలిపివేయాలని, జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలని, 212 జీవోను సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాల సర్వీసు ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించుటకు ట్రెజరర్లకు తగు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రెండు జతల యూనిఫాం . ఐడి కార్డు ఇవ్వాలని, 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి తౌకల రవి, ఎం నాగలక్ష్మి, జయలక్ష్మి భాగ్యలక్ష్మి, కమల, విజయలక్ష్మి, సతీష్, సరిబాబు, సమ్మక్క, మౌనిక, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన జిఎస్టి ధరలు

- **ఆయా దుకాణాల ముందు నోటీసు బోర్డులో ప్రవేశపెట్టాలి.**
- **సిపిఐ పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా. డిమాండ్.**

**డి డి 9 వార్త న్యూస్ ములుగు ప్రతినిధి**

ములుగు మండలం. ములుగు జిల్లా కేంద్రంలోని స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో. ములుగు మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి ముత్యాల రాజు అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ భాష ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.

తగ్గిన జీఎస్టీ ధరలను ములుగు జిల్లాలోని ఆయా దుకాణాల ముందు నోటీసు పట్టికలో.. వినియోగదారులకు తెలిసే విధంగా దుకాణం ముందు ప్రవేశపెట్టాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. లేనిచో వినియోగదారులను ఆయా దుకాణ యజమానులు. హోల్సేల్ టోకు వ్యాపారస్తులు వినియోగదారులను మోసం చేసే అవకాశం ఉందన్నారు. వినియోగదారులకు వ్యాపారస్తులు ఆయా వస్తు సేవల ధరల ను కొనుగోలు చేసిన రసీదులు ఇవ్వాలని వ్యాపార వర్గమును ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేసినారు. జీఎస్టీ పరిధిలోనికి డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ ధరలను కూడా తీసుకురావాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఆయా దుకాణాల ముందు తగ్గిన జిఎస్టి ధరలను ప్రవేశపెట్టనిచో వినియోగదారులను సమీకరించి ఆందోళన పోరాటాలను ఉదృతం చేస్తామని ఆయా ప్రభుత్వాలను ఈ సమావేశంలో హెచ్చరించడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ముత్యాలరాజు. సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య. మండల కమిటీ సభ్యులు. మామిడి నటరాజ్. వాంకుడోత్ వెంకట్రావు. పుల్యాలా రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల్లో జోరుగా నకిలీ వస్తువుల విక్రయాలు

- **పట్టించుకోని అధికారులు**


**డి డి 9 వార్త న్యూస్. ములుగు ప్రతినిధి**

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో మార్వాడీలు ఇతర హోల్ సేల్ కిరాణాం దుకాణాలలో జీరో మాల్ . నకిలీ వస్తువుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఏజెన్సీ గ్రామీణ ప్రాంతం కావడంతో ఎక్కడి ప్రజల అమాయకత్వం ను ఆసరాగా చేసుకొని అందినకాడికి దోచుకుంటున్నారు. ప్రముఖ పేరు పొందిన నాణ్యమైన బ్రాండ్ కంపెనీ వస్తువుల పేర్ల మీద నకిలీ వస్తువులు బ్రాండెడ్ కంపెనీల పేర్లు స్టికరింగ్ చేసి. ఎవరికి అనుమానం రాకుండా అధిక ధరలకు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో జోరుగా నకిలీ వస్తువుల విక్రయాలు. జీరో మాల్ దందా జరుగుతున్న

అధికారుల తనిఖీలు మాత్రం శూన్యం అంటూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు.

జిల్లా అధికారులు నకిలీ వస్తువుల విక్రయాల పై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టాలని. నకిలీ వస్తువుల విక్రయాల పై చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు కోరుతున్నారు.






# కలెక్షన్ల కార్పొరేటర్లకి షాక్

## కాప్రా సర్కిల్ లో కౌన్ డౌన్

## 15 రోజులలో అక్రమ కట్టడాలు సీజ్

- పైసలు తిన్నోళ్ళు పరేషాన్
- అయోమయంలో కార్పొరేటర్లు
- సీజ్ చేస్తే ఊరుకుంటామా..
- లక్షల్లో ముడుపులిచ్చాం.. అవన్నీ బయట పెట్టేస్తాం
- నిర్మాణదారుల అల్టిమేటం



**డిడి 9 వార్త హైదరాబాద్ :** మీకెందుకు... మీ వెనక మేము ఉన్నాం.. మీకు నచ్చినట్లు కట్టుకోండి.. ఎవరొస్తారు చూస్తామంటూ.. అక్రమ నిర్మాణాలకు అండగా నిలిచిన కలెక్షన్ల కార్పొరేటర్లకు మున్సిపల్ అధికారులు తీసుకోబోతున్న చర్యల వల్ల వాళ్ల వసూళ్ల దందా వెలుగులోకి రాబోతోంది. కాప్రా సర్కిల్ పరిధిలోని 4,6వార్డుల్లో అక్రమ కట్టడాలను నిర్మిస్తున్న నిర్మాణ దారుల నుండి లక్షల్లో వసూలు చేసిన కొందరు అవినీతిపరులైన కార్పొరేటర్లు వారి అడ్డగోలు నిర్మాణాలకు మద్దతుగా నిలిచారు. అనుమతులకు విరుద్ధంగా ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతూ కేవలం అధికారులు ఇస్తూ కార్పొరేటర్లకు మామూలు ముట్టజెప్పి కాప్రా సర్కిల్లో అడ్డగోలుగా నిర్మాణాలు చేపట్టిన నిర్మాణదారులకు మున్సిపల్ అధికారులు షాక్ ఇవ్వబోతున్నారు. అక్రమ నిర్మాణాలకు సంబంధించి డి డి 9 వార్తలు వరుస కథనాలు వచ్చిన నేపథ్యంలో అధికారులు ఆయనిర్మాణాలకు సంబంధించి చర్యలకు ఉపక్రమించారు. 15 రోజుల్లో అక్రమ నిర్మాణాలను సీజ్ చేయనున్నట్లు మున్సిపల్ అధికారులు డిడి9 వార్త ప్రతినిధికి తెలిపారు. ఇప్పటికే పలు అక్రమ నిర్మాణానికి సంబంధించి చర్యలు తీసుకోవడం జరిగింది అని 15 రోజుల్లోగా మిగతా అక్రమ నిర్మాణాలను కూడా సీజ్ చేస్తామంటూ వారు ప్రకటించారు. దీంతో నిర్మాణదారులు పరిస్థితి అగమ్య గోచరమైంది. ప్రభుత్వ ఖజానాకు నష్టం తెస్తూ కార్పొరేటర్లకు మునిసిపల్ అధికారులకు మామూలు ముట్ట చెప్పి దర్జాగా అక్రమ కట్టడాలను నిర్మించుకుంటున్న నిర్మాణదారులకు మున్సిపల్ అధికారులు తీసుకోబోయే చర్యలు షాక్ ను ఇవ్వనున్నాయి. తమ అక్రమ నిర్మాణాలను కాపాడతామని హామీ ఇచ్చిన కార్పొరేటర్లకు లక్షల్లో డబ్బులు ముట్ట చెప్పిన నిర్మాణదారులు ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అధికారుల ప్రకటన నేపథ్యంలో అక్రమ నిర్మాణదారులంతా కార్పొరేటర్ లను నిలదీసే అవకాశం ఉంది అదే జరిగితే కాప్రా సర్కిల్లో గులాబీ పార్టీ పరువు రోడ్డున పడే అవకాశం ఉంది బి ఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే కార్పొరేటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న కాప్రా సర్కిల్లో అక్రమ నిర్మాణాలు వెనక కార్పొరేటర్ ఉన్నారనేది జగమెరిగిన సత్యం. ఓవైపు అక్కడ ఎమ్మెల్యే నిర్మాణాలు నుండి డబ్బులు వసూలు చేయొద్దు ఖరాఖండిగా చెప్పిన కార్పొరేటర్ మాత్రం ఆయన మాటను ఏమాత్రం లెక్కచేయకుండా తమ యదేచ్చగా దందాను సాగించారు. ఒక్కో అక్రమ నిర్మాణం నుండి లక్షల్లో గుంజేసిన కార్పొరేటర్లు దర్జాగా తిరిగేస్తున్నారు. పాపం ఎమ్మెల్యే మాటకి విలువ లేకుండా పోయింది. అయితే 15 రోజుల్లో కాప్రా సర్కిల్ లో ఉన్న అక్రమ నిర్మాణాలను సీజ్ చేస్తామంటూ మున్సిపల్ అధికారులు ప్రకటించిన నేపథ్యంలో అక్రమ నిర్మాణ వ్యవహారం వివాదాస్పదం కాబోతోంది. లక్షల్లోకి పైసలు తిన్న కార్పొరేటర్లు ఏం చేస్తారన్నది ఉత్కంఠ గా మారింది.

### అక్రమ కటడాలను ఉపేక్షించేది లేదు చర్యలు తప్పవు, సీజ్ చేస్తాం

అక్రమ కట్టడాలను ఉపేక్షించేది లేదని నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని,ఎవరు అనుమతులు లేకుండా నిర్మాణాలు జరప వద్దని ఏసీపీ కృష్ణమోహన్ అన్నారు. అక్రమ నిర్మాణాలకు గతంలో షోకాజ్ నోటీసులు బుధవారం స్పీకింగ్ నోటీస్ లు జారీచేశామని 15 రోజులలో సీజ్ చేస్తామని సెక్షన్ ఆఫీసర్ తులిజా సింగ్ తెలిపారు.



### అక్రమ కట్టడాల వివరాలివే

- వార్డ్ నంబర్ 6 నాచారం పరిధిలో వైభవ్ టిఫిన్స్ వెనకాల రెండుంటిని మెర్జ చేసి చేస్తున్న 5 అంతస్తుల అక్రమ నిర్మాణం
- వార్డ్ నంబర్ 4,మీర్పేట్ హెచ్బి కాలనీ పరిధిలో హెచ్ బి కాలనీ వార్డ్ కార్యాలయం ఎదురుగా వైన్స్ షాప్ పక్కన అక్రమ నిర్మాణం
- నోమ టాకీస్ పక్కన వివిఎస్ఆర్ గార్డెన్స్ ఎదురుగా అక్రమ నిర్మాణం
- మల్లాపూర్ రత్న దీప్ పక్కన శివ హోటల్ ముందు సాయి తిరుమల మెడికల్ వెనకాల జరుగుతున్న అక్రమ నిర్మాణం







# ఘోర ప్రమాదం

- సెక్యూరిటీ గార్డ్‌కు తీవ్ర గాయాలు



**కొత్తగూడెం, సెప్టెంబర్ 24, (డిడి9 వార్త)**

కొత్తగూడెం: సింగరేణి కార్పొరేట్ ప్రాంతంలో (Singareni Corporate Area) విధులు నిర్వహిస్తున్న ఒక ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్‌కు ఘోర ప్రమాదం జరిగింది. సెప్టెంబర్ 24 రాత్రి సుమారు 10 గంటల సమయంలో సింగరేణి హెడ్ ఆఫీస్ సమీపంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ప్రమాదానికి గురైన వ్యక్తిని ముఖేష్ కుమార్గా గుర్తించారు. హెడ్ ఆఫీస్ వద్ద జరిగిన ఈ యాక్సిడెంట్‌లో ఆయనకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. స్థానికులు వెంటనే స్పందించి అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ముఖేష్ కుమార్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

ఈ ప్రమాదం ఎలా జరిగింది? దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుల ఆస్తుల జప్తు

- బయ్యారం సీఐ కఠిన చర్యలు.
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సిఐ కు ప్రశంస

**పినపాక సెప్టెంబర్ 24 ( డిడి9 వార్త )**

ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన నిందితుల ఆస్తులను జప్తు చేసినట్లు ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు వెల్లడించారు. బుధవారం ఆయన పోలీస్ స్టేషన్‌లో మీడియాతో మాట్లాడుతూ వివరాలు తెలియజేశారు. 2024 జూన్ 29న ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో నమోదు చేసిన Cr.No.78/2024, U/s 8(c) r/w 20(b)(ii)(C), 27A, 29 of NDPS Act1985 కేసు ఆధారంగా ముద్దాయిలతో పాటు వారి బంధువుల ఆస్తులను ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ లో భాగంగా గుర్తించి, చెన్నై కంపిటెంట్ అథారిటీ ద్వారా ఫ్రీజింగ్ ఆర్డర్ తీసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఒక ట్రాక్టర్, ఒక కారు, ఒక ఆటో, నాలుగు మోటార్ సైకిళ్లు, మూడు గృహాలను సీజ్ చేసినట్లు తెలిపారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.23,52,116/ కాగా, కోర్టు ఉత్తర్వుల మేరకు తుది జప్తు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.నిందితులు గంజాయి అక్రమ రవాణా చేసి సంపాదించిన డబ్బుతో తమ పేరుతో పాటు బంధువుల పేర్ల మీద ఆస్తులు కొన్నట్లు దర్యాప్తులో తేలిందని సీఐ తెలిపారు.

**ఆస్తులు జప్తు చేయబడిన వారు**

జాటోత్ విజయ్ (28), కారు డ్రైవర్, అమర్ సింగ్ తండా, తొర్రూరు మండలం, మహబూబాబాద్ జిల్లా జాటోత్ భాస్కర్ (28), ఆటో డ్రైవర్, అమర్ సింగ్ తండా, తొర్రూరు మండలం, మహబూబాబాద్ జిల్లా జాటోత్ సురేష్ @ కన్నా, అమర్ సింగ్ తండా, తొర్రూరు మండలం, మహబూబాబాద్ జిల్లా నునావత్ గణేష్, దుబ్బ తండా, తొర్రూరు మండలం, మహబూబాబాద్ జిల్లా గంజాయి అక్రమ రవాణా నేరస్తులను జైలుకు పంపడమే కాకుండా వారి ఆస్తులను కూడా జప్తు చేయడం ద్వారా కఠిన చర్యలు తీసుకున్న సీఐ వెంకటేశ్వరరావు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు



# మణుగూరు మనుగడ సంక్షోభం

- సింగరేణి భవిష్యత్తుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.
- అఖిల పక్షం రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం

**మణుగూరు సెప్టెంబర్ 24 (డిడి9 వార్త ):**



సింగరేణి భవిష్యత్తుపై మణుగూరు ప్రాంత ప్రజల్లో తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వచ్చే ఐదు ఆరు సంవత్సరాలకు మించి మణుగూరులో బొగ్గు గనులు కొనసాగవని, ఇప్పటికే పనిచేస్తున్న గనులు కూడా త్వరలోనే మూతపడతాయని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం (ఐఆర్ఎస్) తాజా ప్రకటన నేపథ్యంలో స్థానికంగా ఆందోళన వాతావరణం నెలకొంది. దీనిపై స్పష్టం చేసేందుకు, భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని నేతలు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు.బుధవారం స్నేహ గార్డెన్స్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు, సామాజిక కార్యకర్తలు ఒక్కటై స్పందించాయి. సమావేశానికి ఐఎఫ్‌టీయూ ఏరియా అధ్యక్షుడు మిడిదొడ్ల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

**మణుగూరు గనుల పూర్వ వైభవం గుర్తుచేసిన కార్మిక నేతలు**

గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్.డి. నాసర్ పాషా మాట్లాడుతూ, 1974లో పీకే-1 గని ప్రారంభం నుంచి మణుగూరులో సాగిన గనుల చరిత్రను, సింగరేణి కారణంగా పుట్టిన పరిశ్రమలు, పట్టణ అభివృద్ధిని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు ఆ అభివృద్ధి తిరోగమన దిశగా వెళ్తోందని, వందలాది కుటుంబాల ఉపాధి సంక్షోభంలో పడనుందని ఆందోళన వ్యక్తం చేశారు.

**నిర్వాసితులు, రైతుల త్యాగాలు వృథా కాకూడదన్న సిపిఐ**

సిపిఐ పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ మాట్లాడుతూ, బొగ్గు గనుల విస్తరణ కోసం నిర్వాసితులు, రైతులు చేసిన త్యాగాలు మరిచిపోవద్దన్నారు. కొత్త గనులు ప్రారంభం లేనందువల్ల వ్యాపార రంగం, రియల్ ఎస్టేట్, చిన్న చిన్న వృత్తులు క్షీణిస్తున్నాయని, ఇళ్లకు, షాపులకు "టూలెట్" బోర్డులు పెరుగుతున్న స్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రభుత్వం స్పందించకుంటే ఐక్య పోరాటం**

సమావేశంలో పాల్గొన్న సంస్థలు, నేతలు సింగరేణి భవిష్యత్తుపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలని, భరోసా ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే కొత్త గనులను మణుగూరుకు కేటాయించాలని కేంద్రాన్ని ఒత్తిడి చేయాల్సిందేనని తీర్మానించారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు కలిసికట్టుగా విస్తృత ఐక్య ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించారు.సమావేశంలో పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎడారి రమేష్, ఎం.డి. సర్వర్, మంగి వీరయ్య, జీవి రంజిత్, యువజన నాయకులు పాయం శ్రీనివాస్, కే.ప్రసాద్, సీతారాములు, సామాజిక కార్యకర్త పులిపాటి పాపారావు, బీసీ సంఘం కోశాధికారి పొదిలి వీరబాబు, టీయూసీఐ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, పీవైఎల్ నాయకుడు సాధనపల్లి రవి, ఓబి వర్కర్స్ యూనియన్ పెనుగొండ నాగార్జున, ఎంఆర్పిఎస్ నాయకులు కొమ్ము హుస్సేన్, ఉసికెల కొండయ్య, డి.నరసయ్య, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పెదగోని ఆదిలక్ష్మి, రాపర్తి లక్ష్మి, రెస్టారెంట్ అసోసియేషన్ నేత మౌనిక వెంకటరెడ్డి, మోటార్ మెకానికల్ యూనియన్ ఏరియా అధ్యక్షుడు కుంకుళ్ళ బోసు, పిడిఎస్యూతో పాటు అనేకమంది పాల్గొన్నారు.



# డైలీ వేజ్ వర్కర్ల నిరవధిక సమ్మె

- 13వ రోజు చెవిలో పూలు పెట్టుకుని నిరసన
- ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్

**ఏటూరునాగారం, సెప్టెంబర్ 24 (డీడీ9 వార్త):**



డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె కొనసాగుతోంది. బుధవారం 13వ రోజు సమ్మెలో భాగంగా చెవిలో పూలు పెట్టుకుని ఏటూరునాగారంలో తమ ఆందోళనను కొనసాగించారు. వారు మాట్లాడుతూ, “30 ఏళ్లుగా గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో వెట్టిచాకిరి చేస్తూనే ఉన్నా ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించలేదు. టైమ్ స్కేల్ లేకపోవడం, శాశ్వత ఉద్యోగాలపై నిర్లక్ష్యం చూపడం మాకు తీవ్ర నిరాశ కలిగించింది” అని వాపోయారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా సమస్యలు ఏవీ పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ‘సమాన పనికి సమాన వేతనం’ కల్పించి డైలీ వేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. సమ్మెలో దినసరి కార్మికులు పాల్గొనడం వల్ల విద్యార్థులకు భోజనం సరైన సమయానికి అందకపోవడం, తరగతి గదులు, పాఠశాల ఆవరణం పరిశుభ్రం లేకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. తక్షణమే డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించి విద్యార్థుల చదువులకు ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వర్కర్లు డిమాండ్ చేశారు.






# అధ్వానంగా మారిన ఐటిడీఏ రహదారి

- **మరమ్మతులు చేపట్టాలని సిపిఐఎం ఆధ్వర్యంలో ధర్నా**

**భద్రాచలం, సెప్టెంబర్ 24 (డీడీ9 వార్త)**

భద్రాచలంలోని ఐటిడిఏ ప్రధాన రహదారి అధ్వానంగా మారిందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిపిఐ ఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. కొమరం భీమ్ విగ్రహం నుండి చేపట్టిన ర్యాలీ అనంతరం ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ, ప్రతిరోజు ఐఏఎస్ స్థాయి అధికారులు ప్రయాణించే రహదారి ఇంత దారుణ స్థితిలో ఉండడం లజ్జాస్పదమని, పంచాయతీ అధికారులు, ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యమే దీనికి కారణమని వ్యాఖ్యానించారు. గత ఆరు నెలలుగా గుంతల మయం అయిన ఈ రహదారిపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో రోడ్డుపై నీరు నిల్వ ఉండడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు.43 గిరిజన మండలాలకు జవాబుదారీగా ఉండే ఐటీడీఏ ప్రధాన రహదారి పరిస్థితి ఇలా ఉంటే మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. భద్రాచలం పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వ్యవహరిస్తున్నందున, వెంటనే పంచాయతీ నిధులతోనైనా రహదారి మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు.ధర్నా ప్రాంగణానికి వచ్చిన ఐటిడిఏ ఏఓ ప్రతినిధుల వినతి పత్రం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ రహదారి గుంతలమయం అయ్యిన మాట వాస్తవమేనని అంగీకరించి, ఉన్నతాధికారులతో చర్చించి వీలైనంత త్వరగా మరమ్మత్తులు చేపడతామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, పుస్తెల జ్యోతి, కుంజ శ్రీనివాస్, జీవనజ్యోతి, ఎస్. అజయ్ కుమార్, డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు, ఆది పోసి, సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పిల్ల ఎంకన్న, ఎం. సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కేశవాపూర్ గ్రామంలో కోతుల బీభత్సం

- **వ్యక్తి చెవి కోరిక పట్టుకువెళ్ళిన కోతి**

**ములుగు,వెంకటాపూర్,(సెప్టెంబర్ 24):**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామంలో కోతుల బీభత్సం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కంసాలి రాజు (38) తన ఇంటి ముందు పనులు చేసుకుంటూ ఉండగా అకస్మాత్తుగా దూసుకొచ్చిన కోతుల గుంపు అతనిపై దాడి చేసింది. ఈ క్రమంలో ఒక కోతి అతని ఎడమ చేవును కొరికి పట్టుకొని వెళ్లింది. ఈ ఘటన లో రాజు కి తీవ్ర రక్తస్రావం అయ్యింది, స్థానికులు వెంటనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

గ్రామస్థులు తరచుగా కోతుల ఉన్మాదం పెరుగుతోందని, పంటలతో పాటు మనుషులపై దాడులు జరగడంతో భయాందోళనలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అటవీ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలి

**చర్ల మండలం, గుంపెన గూడెం, కొత్తపల్లి గ్రామం, సెప్టెంబర్ 24( డిడి 9 వార్త)**

ఈ రోజు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో వివిధ గ్రామాలలో అంతర్గత రోడ్లు నిర్మించాలని, డ్రైనేజీల పూడిక తీయాలని తక్షణమే ఈ సమస్య లను పరిష్కరించాలని అదేవిధంగా గుంపెన గూడెం గ్రామంలో విద్యుత్ సరఫరా సరిగా లేదని గ్రామస్తులు తెలియజేశారు. వీధిదీపాలు సకాలంలో వెలగడం లేదని రాత్రిపూట చాలా ఇబ్బంది కరంగా ఉంటుందని అక్కడ ఉన్నటువంటి గ్రామ ప్రజల ఆందోళన వ్యక్తం చేశారు. ఆ తర్వాత కొత్తపల్లి గ్రామానికి చేరుకొని ఇక్కడ కూడా అంతర్గత రోడ్డు, డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయాలని కోరారు. వర్షాకాలం కారణంగా దోమలు ఎక్కువగా ఉన్నందున మండలంలో అనేక మంది విష జ్వరాలతో బాధపడుతున్నారని, సత్వరమే ప్రతి గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రామారావు కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బందెల చంటి, గుంపెన గూడెం, కొత్తపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మూడవరోజు దేవి శరన్నవరాత్రుల మహోత్సవములు

**చర్ల, సెప్టెంబర్ 24 (డిడి 9 వార్త)**

చర్ల లోని దత్త సాయి మందిరం లో ఈరోజు దసరా శరన్నవరాత్రుల ను పురస్కరించుకొని మూడవరోజు పూజలు నిర్వహించారు. ఈరోజు తదియ కావున అమ్మవారు కాశి అన్నపూర్ణాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు దత్త సాయి మందిరంలో ఆలయ అర్చకులు విజయ్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీరలు, గాజులు సమర్పించారు. పూజానంతరం అమ్మవారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి సేవలో తరించారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లవేళలా తమపై ఉండేలా చూడాలని ఆ కాశి అన్నపూర్ణ దేవిని భక్తి, శ్రద్ధలతో ప్రార్థించారు. దత్త సాయి మందిరం కమిటీ వారు ఈ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.



# పాము కాటుతో గిరిజన మహిళ మృతి

- **కలిపాక గ్రామంలో విషాదఛాయలు**

**వెంకటాపురం, సెప్టెంబర్ 24 డిడి9 వార్త:**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం తిప్పాపురం పంచాయతీ పరిధిలోని కలిపాక గ్రామంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన పాముకాటు ఘటన ఘోరాంతకమైంది. గిరిజన కుటుంబానికి చెందిన మిడెం లక్ష్మి (55) ఇంట్లో నిద్రిస్తుండగా తుపాకీకట్ల పాము కాటు వేసింది. ఆకస్మాత్తుగా ఏదో కరిచినట్లు గుర్తించిన ఆమె తన కుటుంబ సభ్యులకు వివరించగా, వెంటనే వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్టు డ్యూటీ మెడికల్ ఆఫీసర్ వైద్యపరీక్షల్లో నిర్ధారించారు. ఒక్కసారిగా జరిగిన ఈ విషాద ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతూ విలపించారు. గిరిజన ప్రాంతమైన కలిపాక గ్రామంతోపాటు చుట్టుపక్కల పల్లెల్లోనూ విషాదఛాయలు అలుముకున్నాయి.స్థానికులు మాట్లాడుతూ — ఇలాంటి గిరిజన గ్రామాల్లో సకాలంలో ఆరోగ్య సదుపాయాలు అందుబాటులోకి వస్తే ప్రాణనష్టం నివారించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. పాముకాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో సమయానికి వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక చర్యలు అవసరమని గ్రామస్తులు కోరుతున్నారు.







## ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ భద్రాచలంలో లలితా పరమేశ్వరి అమ్మవారి దర్శనం

- **మూడవ రోజు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం**

**భద్రాచలం, సెప్టెంబర్ 24 (డిడి 9 వార్త)**

భద్రాచలంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా భద్రాచలం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ASP) విక్రాంత్ కుమార్ సింగ్ (IPS) శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. మూడవ రోజు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మవారిని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ప్రత్యేకంగా దర్శించుకుని ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “భద్రాచలంలో ప్రజలకు ఉన్న భక్తి భావం ఎంతో గొప్పది” అని ప్రశంసించారు. అలాగే ప్రజలందరికీ పోలీస్ శాఖ తరఫున దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్సవాల్లో శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షులు ఎమ్మెస్ ఎన్ రాజు, కార్యదర్శి భోగాల శ్రీనివాస్ రెడ్డి, భాస్కరరావు, కొడాలి శ్రీనివాస్ సన్, బెల్లంకొండ పుష్పగిరి, బండారు రాము, కొడాలి చంటి, నాగేశ్వరరావు, లక్ష్మణరావు, దుర్గాప్రసాద్, సాయిరాం తో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మానవత్వాన్ని చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు

- **నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం**

**వి వెంకటాపురం నూగురు సెప్టెంబర్ 24 డిడి 9 వార్త:**

వీరభద్రవరం గ్రామంలో ఆపదలో ఉన్న ఓ నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వెంకటాపురం మండలం వీరభద్రవరం గ్రామానికి చెందిన, గత సంవత్సరం కాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ, ఉండటానికి సరైన ఇల్లు కూడా లేక ఇబ్బంది పడుతున్న పెద్దల రమణ కుటుంబానికి సంఘం అండగా నిలిచింది.

కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు, వెంకటాపురం మండల కార్యదర్శి బట్ట నాగేందర్ తమ వంతు సాయంగా తక్షణ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం రూ. 3,000/ (మూడు వేల రూపాయలు) నగదు, మరియు 25 కేజీల బియ్యం (రైస్ బ్యాగ్) అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇదే స్ఫూర్తితో మరికొందరు ముందుకు రావాలని కోరారు. మండల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని నాయకులను అభినందించారు.

## భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు

- **సాంప్రదాయ పద్ధతిలో పాల్గొన్న మహిళా ఉద్యోగులుపూర్తి**

**భద్రాచలం, సెప్టెంబర్ 24 డిడి9 వార్త:**



తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ ఉత్సవాలు ప్రత్యేక ఉత్సాహంతో సాగుతున్నాయి. ఈ క్రమంలో భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో మహిళా ఉద్యోగులు బుధవారం ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు గిరిజన మ్యూజియం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు, ఐటీడీఏ నివాస గృహ సముదాయ భవనాల్లోని మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించి సాంప్రదాయ పద్దతిలో పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి హాజరైన గురుకులం ఆర్‌సీఓ అరుణకుమారి మాట్లాడుతూ — బతుకమ్మ పండుగ విశిష్టతను గుర్తు చేశారు. “ప్రకృతిని కాపాడుతూ, దైవంగా భావించి గౌరవించడం బతుకమ్మ అంతర్యమని, పూలలోని ఔషధ గుణాలు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయని అందుకే పూలతోనే ఈ పండుగ జరుగుతుంది. గిరిజన యువతీ యువకులు సంస్కృతి, సాంప్రదాయాల విలువను గ్రహించి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత తీసుకోవాలి” అని పిలుపునిచ్చారు. ప్రకృతిని గౌరవిస్తూ పూజించే బతుకమ్మ వేడుక తెలంగాణ రాష్ట్ర పండుగ కావడం గర్వకారణమని పేర్కొన్నారు. వెనుకబడిన ఆదివాసి గిరిజన గ్రామాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, మహిళా సిబ్బంది సాంప్రదాయోత్సవాలను ఇలా జరుపుకోవడం ఆనందకరమని తెలిపారు. అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకల్లో బీఈడీ కళాశాల వార్డెన్ ధనలక్ష్మి, జీసీడీవో అలివేలుమంగ, ఐసిడీఎస్ సూపర్వైజర్ అనసూయ, మహిళా ఉద్యోగులు మాధవి, భవాని, ప్రియాంక, అరుణ, నవ్య నివాసగృహంలోని మహిళలు, చిన్నారులు పాల్గొని వేడుకకు ప్రత్యేక రంజకత్వం తీసుకువచ్చారు.

## షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసులకే భూమి హక్కు

- **బోదాపురం సర్వే నెం.38 భూముల పట్టాల కోసం తహశీల్దార్‌కు వినతి**

**వెంకటాపురం , సెప్టెంబర్ 24 (డి డి 9 వార్త):**

ఏజెన్సీ ప్రాంతంలోని షెడ్యూల్డ్ భూముల్లో ఆదివాసులకే పూర్తి హక్కులు ఉంటాయని, ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటున్న ఆదివాసి రైతులకు తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) ములుగు జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్ డిమాండ్ చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలో బుధవారం (సెప్టెంబర్ 24, 2025) బోదాపురం (జి) గ్రామ పరిధిలోని సర్వే నెం.38 లో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ బోదాపురం ఆదివాసులు వెంకటాపురం మండల తహశీల్దార్‌కు మెమోరాండం సమర్పించారు.

ఈ సందర్భంగా పర్షిక సతీష్ మాట్లాడుతూ, ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల చట్టాలను నిర్వీర్యం చేస్తూ, వారి సంస్కృతి, జీవన విధానాన్ని విచ్ఛిన్నం చేసే కుటిల కుతంత్రాలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ చర్యల వల్ల ఆదివాసులు జీవన, మరణ పోరాటంలోకి నెట్టివేయబడుతున్నారని ఆరోపించారు.

**20 ఏళ్లుగా సాగు:**

బోదాపురం (జి) సర్వే నెం.38లోని ప్రభుత్వ భూముల్లో 115 మంది ఆదివాసి రైతులు సుమారు 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ భూములపై అటవీ శాఖ అధికారులతో కలిసి ప్రభుత్వం దౌర్జన్యంగా వ్యవహరిస్తోందని, ఆదివాసులను సాగు భూముల నుంచి తరిమివేసి, కుట్రపూరితంగా లాక్కోవాలని చూస్తోందని మండిపడ్డారు. "ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు అక్రమ చొరబాటుదారులు కారు, హక్కుదారులు" అని ఫారెస్ట్ అధికారులు గుర్తించాలని పర్షిక సతీష్ అన్నారు. అడవి పుట్టినప్పటి నుంచి ఆదివాసులే అందులో జీవిస్తున్నారనడానికి బలమైన సాక్ష్యాధారాలు ఉన్నాయన్నారు. అటవీ భూమి పేరుతో 20 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న ఆదివాసి రైతులను అడ్డుకోవడం, వారి జీవితాలతో చెలగాటం ఆడటం సరైన విధానం కాదన్నారు.

**అక్రమ కేసులు ఆపండి:**

ఆదివాసి రైతులపై అక్రమ కేసులు బనాయించడం, వేధించడం మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సర్వే నెం.38 లో సాగు చేసుకుంటున్న ఆదివాసి రైతులను తక్షణమే ఆదుకోవాలని, వారికి పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, కంతి చంద్రావు, చింత సమ్మయ్య, పొడెం సత్తిబాబు, ఇర్ప శ్రీనివాసరావు, సోడి సారయ్య, పోడెం నవజీవన్ బాబు, సోడి కృష్ణ, కంతి ప్రశాంత్, కట్టం సూరయ్య, కారం సురేష్, తెల్లం ఆనంద్ కుమార్, రేగ నాగేశ్వరరావు లతో పాటు అధిక సంఖ్యలో ఆదివాసి రైతులు, మహిళలు పాల్గొన్నారు.





## మేడారం అభివృద్ధి పనులపై వేగం పెంచిన ప్రభుత్వం

- **అధికారులతో మంత్రులు సీతక్క, కొండ సురేఖ సమీక్ష**

**డి డి 9 వార్త న్యూస్ ములుగు ప్రతినిధి**



మేడారం సమ్మక్కసారలమ్మ జాతరకు సంబంధించి చేపట్టిన మేడారం అభివృద్ధి పనులపై ప్రభుత్వం వేగం పెంచింది. సీఎం రేవంత్ రెడ్డి మంగళ వారం నాడు అధికారికంగా ప్రణాళికను ఖరారు చేయగా, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచనలతో సచివాలయం నుంచి మంత్రి సీతక్క, వరంగల్ నుంచి మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . సమావేశానికి దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్, ఆర్ అండ్ బీ ఈఎన్సీ మోహన్ నాయక్, పంచాయతీ రాజ్ ఈఎన్సీ ఎన్. ఆశోక్, దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ, “

మేడారం అభివృద్ధి ప్రణాళిక సీఎం రేవంత్ రెడ్డి ఖరారు చేయడంతో కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఇది ఒక మహాఘట్టం. ఈ చరిత్రాత్మక పనిలో మీరు అందరూ భాగమవుతున్నారు. ఈ కృషి శాశ్వతంగా నిలుస్తుంది” అని పేర్కొన్నారు. మేడారం కీర్తి వెయ్యేళ్లు నిలిచేలా అభివృద్ధి పనులు ఉండాలని. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని అని మంత్రులు స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యాల కోసం మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులు ఆదేశించారు. అలాగే మేడారం అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించి వర్కింగ్ డ్రాయింగ్స్, స్ట్రక్చరల్ డిజైన్స్‌ను అత్యంత వేగంగా పూర్తి చేయాలని, తదనుగుణంగా పనుల అంచనాలను సిద్ధం చేసి టెండర్లు తక్షణమే పిలవాలని మంత్రులు ఆదేశించారు.

# ప్రొబేషన్ పూర్తి చేసిన పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని కలెక్టర్‌కు వినతిపత్రం

- **ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొర్సా నర్సింహమూర్తిపూర్తి**
- **క్రమబద్ధీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కలెక్టర్**

**ములుగు జిల్లా వెంకటాపురం సెప్టెంబర్ 24 డిడి9 వార్త**

జిల్లాలో నాలుగేళ్లుగా కష్టపడి సేవలందిస్తున్న పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని ఆదివాసీ నవనిర్మాణ సేన (ఏఎన్ఎస్) నాయకత్వం డిమాండ్ చేసింది. బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా టి.ఎస్.కు ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొర్సా నర్సింహమూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ — ములుగు జిల్లాలో వివిధ గ్రామ పంచాయతీల్లో జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా (జేపీఎస్) నియమితులై నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్న 30 మంది అధికారులు ప్రొబేషన్ పీరియడ్ పూర్తి చేసుకున్నారని వివరించారు. అయితే క్రమబద్ధీకరణ ఆలస్యమవ్వడం వల్ల వారంతా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విన్నవించారు. తగిన వేతనాలు రాకపోవడంతో శ్రమదోపిడీకి గురవుతున్నారని, సరైన భాద్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ గుర్తింపు దక్కడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.గ్రామాభివృద్ధి పథంలో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషిస్తారని, వారిని నిర్లక్ష్యం చేయడం ఆదోపాంతం తప్పని నర్సింహమూర్తి ఆవేదన చెందారు. "గ్రామ పంచాయతీల అభివృద్ధికి సరైన నిధులు కేటాయించకపోవటంతో తమ స్వంత జీతాలను కూడా గ్రామాభివృద్ధి పనులకు వినియోగించాల్సి వస్తోందని, ఇది తీవ్ర అన్యాయం" అని వ్యాఖ్యానించారు. తక్కువ జీతాలతో చాలీలేనట్లుగా జీవిస్తున్నారని, ఇది కొనసాగితే గ్రామీణాభివృద్ధి ఉద్యమం దెబ్బ తింటుందని హెచ్చరించారు.ఇటీవల హన్మకొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో జేపీఎస్‌లను క్రమబద్ధీకరించిన ఉదాహరణను గుర్తు చేస్తూ, ములుగు జిల్లాలోనూ అవే చర్యలు తీసుకోవాలని నిర్దిష్టంగా డిమాండ్ చేశారని ఆయన తెలిపారు. "గత ప్రభుత్వ తప్పుడు విధానాల వల్ల పంచాయతీ కార్యదర్శులకు అన్యాయం జరిగింది, కొత్త ప్రజా ప్రభుత్వం ఈ లోటును పూరించాలి" అని కొర్సా నర్సింహమూర్తి అన్నారు.వారి సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా కలెక్టర్ దివాకరా టి.ఎస్. — "ప్రొబేషన్ పూర్తి చేసుకున్న జేపీఎస్‌ల రెగ్యులరైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయడానికి జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్‌కు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాను. సమగ్రంగా పరిశీలించి త్వరలోనే క్రమబద్ధీకరణ ప్రకటన చేస్తాం" అని హామీ ఇచ్చినట్టు ఏఎన్ఎస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇర్ప బాబు, గోపాల్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాలకు దసరా సెలవులు ప్రకటించాలి

**డి డి 9 వార్త న్యూస్ ములుగు ప్రతినిధి**

సచివాలయంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను ఐ ఎన్ టి యు సి అనుబంధ తెలంగాణ స్టేట్ ఇందిరా ప్రియదర్శిని అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కలసి అంగన్వాడీ కేంద్రాలకు దసరా సెలవులు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడి లబ్ధిదారులకు టేక్ హోమ్ రేషన్ రూపంలో పౌష్టికాహారం అందజేస్తామని, అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు బతుకమ్మ ఆడుకునే అవకాశం కల్పించాలని మంత్రి సీతక్క కి వినతి పత్రం అంగన్వాడీ టీచర్లు అందజేశారు.

**సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క**

అంగన్వాడి కేంద్రాలకు దసరా సెలవులు ప్రకటించే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చిన మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపిన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు మంత్రికి వినతిపత్రం సమర్పించిన వారు.. తెలంగాణ స్టేట్ ఇందిరా ప్రియదర్శిని అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ డీ. అన్నపూర్ణ , హైదరాబాద్ అధ్యక్షురాలు నస్రీన్, సుజాత, జీ. గిరిజ తదితరులు పాల్గొన్నారు.



# 19 మండలాల్లో 'ఆది కర్మయోగి అభియాన్' రచ్చబండ

- **సెప్టెంబర్ 23 నుంచి 30 వరకు 130 గ్రామాల్లో కార్యక్రమాలు – ఐటీడీఏ పీఓ బి. రాహుల్**

**భద్రాచలం, సెప్టెంబర్ 24 ( డిడి 9 వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమం కోసం కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ (Ministry of Tribal Welfare Affairs) ఆధ్వర్యంలో "ఆది కర్మయోగి అభియాన్" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ పథకం కింద ఐటీడీఏ పరిధిలోని 19 మండలాల్లో గల 130 మారుమూల గ్రామాలలో ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకు కార్యక్రమాలు జరగనున్నాయని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీఓ) బి. రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆది సేవ కేంద్రాల ప్రారంభం, సమస్యల గుర్తింపు

ఈ అభియాన్‌లో భాగంగా ఆయా గ్రామాలలో 'ఆది సేవ కేంద్రాలు' ప్రారంభించబడుతాయి.

అనంతరం రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, గ్రామస్తుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటారు. సేకరించిన సమస్యల ఆధారంగా ప్రతిపాదనలు తయారు చేయడం జరుగుతుందని పీఓ తెలిపారు.

ఈ కార్యక్రమం జరుగు మండలాల్లోని ముఖ్యమైన గ్రామాల జాబితాను ఆయన వెల్లడించారు:

దుమ్ముగూడెం: అంజుబాక, ఆర్లగూడెం, చిన్న నల్లబెల్లి, సుబ్బారావుపేట, గంగోలు గౌరవం, పైడాకుల మడుగు, చెరువుపల్లి, కొత్తపల్లి, రామచంద్రునిపేట, అచ్యుతాపురం, మహదేవపురం, నారాయణరావుపేట, ధర్మపురం, పాత మారేడుబాక, జెడ్. మారేడుబాక, చింతగుప్ప, పైడిగూడెం, సీతానగరం, దబ్బ నూతల, కొత్తూరు, పెద్ద కమలాపురం, రామారావుపేట, సింగవరం, కొత్తగూడెం తదితర గ్రామాలు.

ఆళ్లపల్లి: రామానుజగూడెం, అనంతపూర్, మర్కోడు.

అన్నపురెడ్డిపల్లి: అన్నదేవం.

అశ్వాపురం: పాములపల్లి, గోండిగూడెం, మామిళ్ళవాయి, తుమ్మల చెరువు.

అశ్వరావుపేట: అనంతారం, వేదాంతపురం, బచ్చువారి గూడెం, జమ్మి గూడెం, కన్నయ్యగూడెం, తిరుమలకుంట, గురుడపాడు, నందిపాడు.

బూర్గంపాడు: నకిరుపేట, కృష్ణ సాగర్, ఉప్పుసాఖ.

చంద్రుగొండ: గుర్రంగూడెం, పోకల గూడెం, తుంగారం.

చర్ల: కేశవాపురం, దేవరపల్లి, కుర్ణపల్లి, కత్తిగూడెం, ఆర్. కొత్తగూడెం, పెద్ద మెడిసిలేరు, తిప్పాపురం, కలివేరు, చీమనపాడు, సింగసముద్రం.

దమ్మపేట: అక్కినేపల్లి, అంకంపాలెం, నాగుపల్లి, గుండెపల్లి, జగ్గారం, బాలరాజు గూడెం, పెద్ద గొల్లగూడెం.

గుండాల: గలబా, లింగగూడెం, ము



త్తాపురం, కచనపల్లి, మామ కన్ను, దామరతోగు, సత్తెనపల్లి, శెట్టిపల్లి.

జూలూరుపాడు: పాపకొల్లు, కరవారి గూడెం, మాచినేనిపేట, కరకగూడెం, చిరుమళ్ళ, సంపత్ మోతే, రేగళ్ల, సమత ప.

లక్ష్మీదేవి పల్లి: కరుకొండ, బంగారు చలక, గుట్ట మల్లారం, పెనుకోడుచలక, రేగళ్ల.

ములకలపల్లి: రాజన్న గూడెం, కమలాపురం, జగన్నాథపురం, మాదారం, మూకమామిడి, పొగడ్లపల్లి, అన్నారం, పూసిగూడెం, తిమ్మంపేట.

పాల్వంచ: చంద్రాల గూడెం, రంగాపురం, పాయకారి యానంబైలు, సూరారం, తొగూడెం, ఉల్వనూరు, కారేగట్టు.

పినపాక: సింగిరెడ్డిపల్లి, అల్లంపల్లి, గడ్డంపల్లి, కోట్లపల్లి.

సుజాతనగర్: సర్వారం, సీతంపేట, సింగభూపాలెం.

టేకులపల్లి: బేతంపూడి, బోడు, గంగారం, గొల్లపల్లి, పెగలపాడు.

ఇల్లందు: చల్ల సముద్రం, కొమరారం, రాఘవయ్య గూడెం, మామిడి గుండాల, రొంపేడు.

పీఓ బి. రాహుల్ ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి నియమించబడిన నోడల్ ఆఫీసర్లు, ప్రత్యేక అధికారులు, డీఎంటీలు, బీఎంటీలు మరియు ఇతర శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు. అధికారులు గ్రామాల్లో కాలినడకన ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకొని, గ్రామసభ నిర్వహించి, గ్రామస్తుల సమక్షంలో తీర్మానించి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన ఆదేశించారు.

# మణుగూరు మనుగడ సంక్షోభం

- సింగరేణి భవిష్యత్తుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.
- అఖిల పక్షం రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం

**మణుగూరు సెప్టెంబర్ 24 (డిడి9 వార్త ):**

సింగరేణి భవిష్యత్తుపై మణుగూరు ప్రాంత ప్రజల్లో తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వచ్చే ఐదు ఆరు సంవత్సరాలకు మించి మణుగూరులో బొగ్గు గనులు కొనసాగవని, ఇప్పటికే పనిచేస్తున్న గనులు కూడా త్వరలోనే మూతపడతాయని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం (ఐఆర్ఎస్) తాజా ప్రకటన నేపథ్యంలో స్థానికంగా ఆందోళన వాతావరణం నెలకొంది. దీనిపై స్పష్టం చేసేందుకు, భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని నేతలు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు.బుధవారం స్నేహ గార్డెన్స్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు, సామాజిక కార్యకర్తలు ఒక్కటై స్పందించాయి. సమావేశానికి ఐఎఫ్‌టీయూ ఏరియా అధ్యక్షుడు మిడిదొడ్ల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

**మణుగూరు గనుల పూర్వ వైభవం గుర్తుచేసిన కార్మిక నేతలు**

గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్.డి.నాసర్ పాషా మాట్లాడుతూ, 1974లో పీకే-1 గని ప్రారంభం నుంచి మణుగూరులో సాగిన గనుల చరిత్రను, సింగరేణి కారణంగా పుట్టిన పరిశ్రమలు, పట్టణ అభివృద్ధిని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు ఆ అభివృద్ధి తిరోగమన దిశగా వెళ్తోందని, వందలాది కుటుంబాల ఉపాధి సంక్షోభంలో పడనుందని ఆందోళన వ్యక్తం చేశారు.

**నిర్వాసితులు, రైతుల త్యాగాలు వృథా కాకూడదన్న సిపిఐ**

సిపిఐ పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ మాట్లాడుతూ, బొగ్గు గనుల విస్తరణ కోసం నిర్వాసితులు, రైతులు చేసిన త్యాగాలు మరిచిపోవద్దన్నారు. కొత్త గనులు ప్రారంభం లేనందువల్ల వ్యాపార రంగం, రియల్ ఎస్టేట్, చిన్నచిన్న వృత్తులు క్షీణిస్తున్నాయని, ఇళ్లకు, షాపులకు "టూలెట్" బోర్డులు పెరుగుతున్న స్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రభుత్వం స్పందించకుంటే ఐక్య పోరాటం**

సమావేశంలో పాల్గొన్న సంస్థలు, నేతలు సింగరేణి భవిష్యత్తుపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలని, భరోసా ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే కొత్త గనులను మణుగూరుకు కేటాయించాలని కేంద్రాన్ని ఒత్తిడి చేయాల్సిందేనని తీర్మానించారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు కలిసికట్టుగా విస్తృత ఐక్య ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించారు.సమావేశంలో పాల్గొన్నవారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎదారి రమేష్, ఎం.డి. సర్వర్, మంగి వీరయ్య, జీవి రంజిత్, యువజన నాయకులు పాయం శ్రీనివాస్, కే.ప్రసాద్, సీతారాములు, సామాజిక కార్యకర్త పులిపాటి పాపారావు, బీసీ సంఘం కోశాధికారి పొదిలి వీరబాబు, టీయూసీఐ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, పీవైఎల్ నాయకుడు సాధనపల్లి రవి, ఓబి వర్కర్స్ యూనియన్ పెనుగొండ నాగార్జున, ఎంఆర్పిఎస్ నాయకులు కొమ్ము హుస్సేన్, ఉసికెల కొండయ్య, డి. నరసయ్య, పిఒడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పెదగోని ఆదిలక్ష్మి, రాపర్తి లక్ష్మి, రెస్టారెంట్ అసోసియేషన్ నేత మౌనిక వెంకటరెడ్డి, మోటార్ మెకానికల్ యూనియన్ ఏరియా అధ్యక్షుడు కుంకుళ్ళ బోసు, పిడిఎస్యూతో పాటు అనేకమంది పాల్గొన్నారు.







# అతడంటేనే వైద్యం

- వాగులు వంకలు మైళ్లు దాటిన వైద్యం*
- ఎండ వాన లెక్క చేయకుండా గిరిజన గ్రామాలకు వైద్యం
- కాలి నడకతోనే మైళ్ళ దూరం
- కొండాయి వైద్యుడు హెచ్. ప్రణీత్ కుమార్ ఘనత

**డిడి9 వార్త సెప్టెంబర్ 24 కన్నాయిగూడెం/ఏటూర్ నాగారం:**





ఏటూర్ నాగారం మండలంలో గల దొడ్ల,మల్యాల, కొండాయికీ వైద్యం అందాలంటే మండల కేంద్రం 18 మైళ్ళు దాటి వెళ్లాల్సిందే..! వాగులు వంకలు దాటితేనే గిరిజన గ్రామాలకు వైద్యం అందుతుంది. ఎండ వాన లెక్కచేయకుండా వైద్యం చేయడానికి కాలినడకతో వాగులు దాటుతూ వైద్యం చేస్తున్న డాక్టర్ ప్రణీత్ కుమార్ గిరిజన ప్రజలకు వైద్యం అందించడమే తన లక్ష్యంగా పెట్టుకొని తన ప్రాణాలు కూడా లెక్కచేయకుండా వాగులో వరదలో నడుస్తూ,పడవలో వెళ్తూ ఒక్కోసారి వాగులో ఈతొచ్చే వారి సహాయంతో తన వస్తువులు భద్రపరుచుకొని వాగులు దాటుతూ వైద్యం చేస్తున్న వైద్యాధికారి ప్రణీత్ అక్కడ ఉండే వ్యక్తులతో రోగులతో ఆప్యాయంగా పలకరించుతూ ప్రేమగా మాట్లాడుతూ నిత్యం గ్రామాల చుట్టూ తిరుగుతూ అంటూ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ ఆశా వర్కర్ల సహాయంతో గర్భిణీ స్త్రీలను పిల్లలను తగు జాగ్రత్తలు ఏర్పాటు చేస్తున్న వైద్యాధికారి ప్రణీత్ గొప్పతనం. కొంతమంది డ్యూటీ కి వచ్చామా..! వెళ్ళామా...! జీతం వస్తే సరిపోతుంది. అనుకునే వాళ్లనే చూసాము కానీ పేదలకు ఉచిత వైద్యం అందడమే తన లక్ష్యంగా పెట్టుకొని మారుమూల గిరిజన గ్రామ ప్రజలకు మూడు సంవత్సరాలుగా వైద్యం అందిస్తున్న వైద్యాధికారి.పేదవారికి వైద్యం అందించడంలో ఎంతటి కష్టమైనా లెక్కచేయకుండా ప్రజలకు వైద్యం అందించే ఇలాంటి డాక్టర్లు సమాజానికి అవసరం

**వైద్యాధికారి హెచ్.ప్రణీత్ కుమార్ డాక్టర్ ప్రణీత్ కుమార్ మాటల్లో**

నేను నా పై అధికారి ప్రోత్సాహంతోనే నా వృత్తి పట్ల నిజాయితీగా పనిచేస్తున్నాను, పేద ప్రజలకు వైద్యం అందించడం అనేది నా చిన్నప్పటి నుంచి నా లక్ష్యం. ఆ లక్ష్యం పెట్టుకుని చదువుకొని జాబ్ సంపాదించుకున్నాను. ఉద్యోగం వచ్చాక పేద ప్రజలకు వైద్యం అందించడంలో ఆనందం వెతుక్కున్నాను కాబట్టి ఎంతటి కష్టాన్ని అయినా లెక్క చేయకుండా ఇంత దూరం వచ్చి వాగులు దాటి వైద్యం చేస్తున్నాను

# ఇందిరమ్మ ఇళ్లు పేదల కల సాకారం: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- అశ్వాపురంలో నమూనా గృహం ప్రారంభం
- 97 మందికి పట్టాల పంపిణీ

**అశ్వాపురం, సెప్టెంబర్ 24 (డిడి 9 వార్త )**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి పథకంలో భాగంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలంలో నమూనా గృహం ప్రారంభమైంది. అశ్వాపురం మండల పరిధిలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు పాల్గొన్నారు.

మండల MPDO కార్యాలయ ప్రాంగణంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహంను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన నమూనా గృహాన్ని పూర్తిగా పరిశీలించి, నాణ్యతను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదవాడి సొంతింటి కలను సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, దశలవారీగా పేదలందరికీ ఇళ్లు ఇప్పించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. నమూనా గృహాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం, మండలంలోని 97 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు తమ చేతుల మీదుగా ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూడు సంవత్సరాల్లో అర్హులందరికీ ఇల్లు, ఆర్థిక భరోసా: మంత్రి పొంగులేటి

- **రైతుల సంక్షేమం, పేదవర్గాల ఆత్మగౌరవమే ప్రభుత్వ లక్ష్యం**
- **ఆత్మ కమిటీ చైర్మన్‌గా సుంకవెల్లి వీరభద్రరావు ప్రమాణ స్వీకారం**
- **966 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, రూ. 19 లక్షల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట సెప్టెంబర్ 24**

(డిడి 9 వార్త ): రాబోయే మూడు సంవత్సరాలలో రాష్ట్రంలోని ప్రతి అర్హుడికి ఇల్లు, ఆర్థిక మద్దతు, భరోసా మరియు భద్రత అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. రైతుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన ప్రకటించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని అశ్వరావుపేట డివిజన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) కమిటీ చైర్మన్ మరియు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం, లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమం శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో బుధవారం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా, ఆత్మ కమిటీ చైర్మన్‌గా సుంకవెల్లి వీరభద్రరావు మరియు 24 మంది సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకుని ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం, మంత్రి 966 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 19 మంది లబ్ధిదారులకు రూ. 19,02,204 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

**ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం.**

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆత్మ కమిటీ చైర్మన్ పదవికి నియామకం ద్వారా రైతులకు న్యాయం చేసినట్టయిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి పేదవాడికి నిజమవ్వాలని, పేదవర్గాల ఆత్మగౌరవం కోసం పనిచేస్తామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ ఎటువంటి ఆర్భాటాలకు పోకుండా, పేదవాడి గౌరవానికి భంగం కలగకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రూ. 500కే గ్యాస్, సుమారు 11 లక్షల మందికి నూతన రేషన్ కార్డులు, 7 లక్షల మంది పాత రేషన్ కార్డులలో పేర్ల నమోదు వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలు అయ్యాయని మంత్రి పేర్కొన్నారు. ఇల్లు అనేది పేదవారి ఆత్మగౌరవం అని, అందుకే రాబోయే మూడు సంవత్సరాలలో విడతల వారీగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఇందిరమ్మ ఇళ్ల నిధులు ఫౌండేషన్ నుండి గృహప్రవేశాల వరకు విడతల వారీగా లబ్ధిదారుని ఖాతాలో నేరుగా జమ చేస్తామని తెలిపారు.

**ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రశంసలు:**

కార్యక్రమంలో పాల్గొన్న అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే మొదటిసారిగా ఆత్మ కమిటీ చైర్మన్ నియామకం అశ్వరావుపేట నియోజకవర్గంలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో పేదవర్గాల సంక్షేమానికి అవకాశాలు సృష్టించడం గొప్ప కార్యక్రమం అని అన్నారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, ఆత్మ కమిటీ సభ్యులు పంటలు, వ్యవసాయం, చేపల పెంపకం మరియు ఇతర సబ్సిడీ స్కీములలో రైతులు నేరుగా లబ్ధి పొందే విధంగా జిల్లా యంత్రాంగం మద్దతు ఇస్తుందని తెలిపారు. సబ్సిడీ స్కీమ్స్‌లో పారదర్శకత, ఇళ్ల నిర్మాణ పథకాల్లో సక్రమ చెల్లింపులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, రైతులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్‌లో పబ్లిసిటీ అసిస్టెంట్ పోస్టులు

- **దరఖాస్తుకు ఈ నెల 26 చివరి తేదీ!**

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 24 (డిడి9 వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగ యువతకు శుభవార్త. జిల్లా పౌరసంబంధాల అధికారి (డీపీఆర్వో) కార్యాలయంలో పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటో కెమెరామెన్ 1, వీడియో కెమెరామెన్ 1) పోస్టులను ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నారు. అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 26 (శుక్రవారం) సాయంత్రం 5.00 గంటల వరకు గడువు ఉంది.

**అర్హతలు, ప్రాధాన్యత వివరాలు**

అర్హత: ఏదైనా డిగ్రీతో పాటు అనుభవం ఉండాలి.

ప్రాధాన్యత:

ఏపీ/తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ద్వారా జారీ చేయబడిన 'సినీ ఫోటోగ్రఫీ' అర్హత పత్రం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

**దరఖాస్తు విధానం**

ఆసక్తి మరియు అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను విద్యార్హతలకు సంబంధించిన జిరాక్స్ కాపీలతో జతచేసి, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, IDOC, పాల్వంచ చిరునామాలో ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా సమర్పించాలి.

వేతనం ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 27,130/ (ఇరవై ఏడు వేల నూట ముప్పై రూపాయలు) వేతనంగా చెల్లించబడుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

## బూర్గంపాడులో ఆదివాసి నాయకుడు

# చుంచు రామకృష్ణకు ఘనస్వాగతం!



- **'ఛలో భద్రాచలం ధర్మయుద్ధం'లో భాగంగా 'జన చైతన్య జోడా యాత్ర'**

**బూర్గంపాడు, సెప్టెంబర్ 24 (డిడి9 వార్త):**

'ఛలో భద్రాచలం ధర్మయుద్ధం'లో భాగంగా ఆదివాసి రాష్ట్ర నాయకులు, కార్యచరణ కమిటీ చైర్మన్ చుంచు రామకృష్ణ గారు నేడు బూర్గంపాడు మండలంలో నిర్వహించిన 'జన చైతన్య జోడా యాత్ర' సందర్భంగా ఉదయం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు, ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

సారపాక నుండి పర్యటన ప్రారంభించిన రామకృష్ణ గారు, అనంతరం గుట్ట లక్ష్మీపురం గ్రామంలో జరిగిన 'తాటి వారి' వంశస్తుల ఆరాధ్య దైవం పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివాసి హక్కులు, భద్రాచలం కేంద్రంగా జరుగుతున్న ధర్మయుద్ధంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు తాటి సత్యనారాయణ, కన్వీనర్ గనిబోయిన చిపిరయ్య, మాజీ జెడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, అలాగే ఆదివాసీ నాయకులు సున్నం భిమరాజు, బొర్రా భద్రయ్య, పొడియం నరేంద్ర, కురసం వెంకన్న, గొవింద్, మెండి భాస్కర్, దనసరి శ్రీను, సంపకం నాగేరావు, ముర్రం రాంబాబు, పాయం రాజు, కణితి దేవ, కాక శ్రీను తదితరులు, ఆదివాసీ పెద్దలు మరియు రాష్ట్ర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలు గోడపత్రిక ఆవిష్కరణ

**డి డి 9 వార్త న్యూస్ ములుగు ప్రతినిధి**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ.

బుదవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ బతుకమ్మ సంబరాల నేపథ్యంలో రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని, ఈ పండుగలో సమాజంలోని అన్ని వర్గాల మహిళలు ఒక్కటిగా కలసి జరుపుకోవడం ప్రత్యేకత అని అన్నారు.

ములుగు జిల్లాలో సెప్టెంబర్ 27వ తేదీన సాయంత్రం 3.00 గంటలకు ములుగు కలెక్టరేట్ లో జరగబోయే బతుకమ్మ సంబరాలలో మహిళా ఉద్యోగులు, మహిళా సంఘాలు ప్రజలందరూ విశేషంగా పాల్గొని పండుగ వైభవాన్ని మరింతగా పెంచాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సంపత్ రావు (అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు) మాట్లాడుతూ ప్రతి మహిళా ఉద్యోగి ఈ బతుకమ్మ సంబరాలలో తప్పనిసరిగా పాల్గొనాలనీ తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఈ పండుగలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయని, బతుకమ్మను ఉత్సాహభరితంగా జరుపుకోవడానికి జిల్లా సంఘం తరపున అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షురాలు కే. శిరీష ఆధ్వర్యంలో ఈ బతుకమ్మ సంబరాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కందుల జీవన్ కుమార్ ఉపాధ్యక్షురాలు కే. శిరీష, జిల్లా నాయకులు ఆర్. రామకృష్ణ, రఫిక్, శైలజ, నాగశ్రీ, భగవత్ గీత, అనంతలక్ష్మి, కమరున్నిసా బేగం, రమాదేవి, కావ్య తదితరులు పాల్గొన్నారు.





# భద్రాచలంలో 13 ఏళ్ల దివ్యాంగ చిన్నారికి ఆపన్నహస్తం

- **మానవత్వం చాటిన చేతన మీ సేవ నిర్వాహకులు రంజిత్ నాయక్**
- **ఏజెన్సీలో భూక్యా రంజిత్ నాయక్ సేవలు మరువలేనివి**

**భద్రాచలం సెప్టెంబర్ 24 (డిడి 9 వార్త):**

భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో నివసిస్తున్న 13 ఏళ్ల దివ్యాంగురాలు చిట్టి కుటుంబం కనీస జీవనోపాధి కోసం తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. తల్లి అనారోగ్యంతో మంచానికే పరిమితమవగా, అమ్మమ్మ అలిమా సంరక్షణలో ఆ చిన్నారి జీవనం సాగిస్తోంది. ఈ విషయాన్ని గమనించిన చేతన మీ సేవ నిర్వాహకుడు భూక్యా రంజిత్ నాయక్ మానవత్వం చాటుతూ ముందుకు వచ్చారు. బుధవారం ఆమె కుటుంబానికి అండగా నిలుస్తూ 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సహాయాన్ని మదర్ థెరిస్సా వ్యవస్థాపక అధ్యక్షుడు కొప్పుల మురళి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు భూక్యా మాన్‌సింగ్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు దారావత్ భాస్కర్ చేతుల మీదుగా చిన్నారికి చేరవేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వక్తలు సమాజంలో ప్రతి ఒక్కరూ భూక్యా రంజిత్ నాయక్‌ను ఆదర్శంగా తీసుకుని, తోచినంత సహాయం చేయాలని కోరారు. నిరుపేదలకు చేయూతనివ్వడం మానవధర్మమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భూక్యా రంజిత్ నాయక్, కొండపల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంతో పేదల ఆకలి తీరింది

- **కూలీలకు పనిముట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**బూర్గంపాడు, డిడి 9 వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలంలో ఉపాధి హామీ కూలీలకు పనిముట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల ఆకలి తీర్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.

2006లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారు ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడుతోందని ఆయన చెప్పారు. వ్యవసాయ పనులు లేని రోజుల్లో పేదలు పని కోసం వలస వెళ్లకుండా, వారి నివాస గ్రామాల్లోనే ఉపాధి కల్పించి, గ్రామాలను అభివృద్ధి చేయడమే ఈ పథకం లక్ష్యమని తెలిపారు. కూలీలకు రోజుకు రూ. 307 చొప్పున చెల్లిస్తామని, ఈ డబ్బులు 15 రోజుల్లో వారి ఖాతాల్లో జమవుతాయని వివరించారు. అలాగే, పని ప్రదేశాల్లో త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాచలంలో ఏరియా వైద్యశాలలో రక్తదాన శిబిరం

**భద్రాచలం సెప్టెంబర్ 24 ( డిడి 9 వార్త )**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ శిబిరంలో జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, బాబి, చర్ల మండలం నుండి బిట్రగుంట క్రాంతి కుమార్, బత్తుల వెంకటేశ్వర్లు, గుమ్మల వేణు కుమార్, కుప్ప మాధవరావు, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు త్రినాధ రెడ్డి, కుందవరపు ప్రవీణ్ కుమార్, దేగల సురేష్ వంటి యువ నాయకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్ మోహన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న గారు సహకరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ సేవలో భాగంగా రక్తదానం చేయడం గొప్ప విషయమని, యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.





# రెవిన్యూ డివిజన్ కోసం నిరాహార దీక్ష

- **లక్ష్మి నరసింహ స్వామి ఆలయం దగ్గర పోస్టర్ విడుదల చేసిన డి ఆర్ ఎస్ నేత**
- **డా జాడి రామరాజు నేత**

**డి డి 9వార్త న్యూస్ ములుగు ప్రతినిధి**

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రం లో బీజేపీ. మండల అధ్యక్షులు రావుల జానకిరావు ఆధ్వర్యంలో మల్లూరు శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయం దగ్గర బీజేపీ నాయకులు. రెవిన్యూ డివిజన్ సాధన సమితి అధ్యక్షులు. డా. జాడి రామరాజునేత రెవిన్యూ డివిజన్ ఆమోదం కోసం 48గంటల నిరాహార దీక్ష పోస్టర్ విడుదల చేశారు. అదేవిదంగా రెవిన్యూ డివిజన్ ఆమోదం వలన ఏజెన్సీ ప్రాంతాలోని గత 40సంత్సరాల కింద పొడుకోట్టి సాగు చేసుకుంటున్నా భూములకు హక్కు పత్రాలు వచ్చే అవకాశం ఉంటాయని భూమి సమస్యలు పరిస్కారం అవుతాయాని అన్నారు అదేవిదంగా ఏటూరునాగారం మంగపేట తడ్వాయి కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం మండల లో ఉన్నా రైతులకు సామాన్య ప్రజలకు ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండడం వలన పంట నష్టపోయిన రైతులకు ఏంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించే అవకాశలు ఉంటాయని అన్నారు అదేవిదంగా ఏజెన్సీ ప్రాంత రైతులు సాగునిరు లేక పోవడం వలన లక్ష ఎకరాలు భూమి బిడు పోతున్నా భూములకు. దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి రైతులకు సాగునిరు త్రాగునిరు వచ్చే అవకాశం ఉంటాయని అన్నారు ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంత నాయకులు మేధావులు పత్రిక మిత్రులు ప్రజా సంఘాల నాయకులు ఆలోచించండి అర్థం చేసుకొని ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ కోసం చేసే నిరాహార దీక్షలో పాల్గొని విజయవంతం చెయ్యండి అన్నారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు రామిడి సురేష్ పటేల్ మాజీ మండల అధ్యక్షులు ఎర్రం గాని వీరన్ కుమార్ పోడెం రవీందర్ రామాగాణి నరేందర్ కాసార్ల మల్లారెడ్డి బొల్లి కొండా సాంబయ్య బడే జగన్ నీదిదవల శ్రీనివాస్ కొట్టుగోసు ప్రసాద్ గుండారపు రోహిట్ కుమార్ గూడా యాదగిరి తొలిం శంకర్ కొమురం కన్నయ్య కుమ్మరి సత్యం తదితరులు పాల్గొన్నారు